పోలీసుల మానసికోల్లాసానికే స్పోర్ట్స్ మీట్

- కమాండెంట్ శ్రీనివాసరావు
- 17వ పోలీస్ బెటాలియన్‌లో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

బెటాలియన్‌లో రన్నింగ్ పోటీలను ప్రారంభిస్తున్న కమాండెంట్ శ్రీనివాసరావు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 3: విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది తీరిక లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, పోలీసు అధికారులు, సిబ్బంది మానసికోల్లాసం కోసం స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశామని కమాండెంట్ శ్రీనివాసరావు అన్నారు. సిరిసిల్లలోని సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో గురువారం స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ మేరకు అడిషనల్ డీజీపీ సంజయ్‌కుమార్ జైన్ ఆదేశాలతో బెటాలియన్ కంపెనీస్ ఆన్యువల్ గేమ్స్, స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయగా, కమాండెంట్ శ్రీనివాస్‌రావు జెండా ఎగురవేసి ప్రారంభించారు. మొదట పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈనెల 6 వరకు ఈ స్పోర్ట్స్ మీట్ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా క్రికెట్, జావెలిన్ త్రో, షాట్‌పుట్, కబడ్డీ, టగ్ అఫ్ వార్, లాంగ్ జంప్, హైజంప్, 5 కిలోమీటర్ల రన్నింగ్, క్యారం బోర్డు, చెస్, షటిల్, వాలీబాల్ తదితర ఆటలు ఉంటాయన్నారు. స్పోర్ట్స్ మీట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ఆఖరి రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సాంబశివరావు, రాందాసు, ఉదయ భాస్కర్, ఏవో ప్రమీల, ఆర్ఐలు నారాయణ, శ్రీధర్, శ్రీనివాస్, నేమాజీ, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బాలికలకు కర్రసాములో శిక్షణ

శిక్షణ నిర్వాహకులతో బాలికలు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ) : బాలికల్లో ఆత్మస్థైర్యం పెంపునకు ఉచిత కర్రసాములో శిక్షణ ఇస్తున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు పున్నం చందర్ తెలిపారు. దసరా సెలవులను పురస్కరించుకుని సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు కర్రసాములో 15 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. స్థానిక బాలుర కళాశాల మైదానంలో గురువారం శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించారు. 150 మంది బాలికలు కర్రసాములో శిక్షణ పొం దేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. బాలికల రక్షణ కోసం కర్రసాము ఒక ఆయుధంగా పనికొస్తుందని తెలిపారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం కర్రసాము ద్వారా వస్తుందని తెలిపారు. ప్రముఖ కరాటే మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ కర్రసాముతో పాటు కరాటే శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. 12 సంవత్సరాల బాలికల నుంచి 25 సంవత్సరాల యువతుల వరకు ఉచిత శిక్షణ ఇస్తామని చె ప్పారు. శిక్షణ కోసం చాలా మంది బాలికలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి దాసరి తిరుమల, యెలగొండ ఆంజనేయులు,కనుకుంట్ల సంజన తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి కృషి

- అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్

వృద్ధుడిని సన్మానిస్తున్న అదనపు కలెక్టర్

కలెక్టరేట్, అక్టోబర్ 3 : వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. గురువారం వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా స్త్రీశిశు వయోవృద్ధుల దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని వయోవృద్ధుల ఆశ్రమాల్లో చెస్, క్యారం, లూడో ఆటల పరికరాలు అందుబాటులో ఉంచామని, వారిని విహార యాత్రలకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అనంతరం ఆశ్రమాల బాధ్యులను సన్మానించారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం, ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా వైద్యాధికారి వసంతరావు, ఆయా శాఖల అధికారులు, పలు ఆశ్రమాల బాధ్యులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలకు విద్యుత్ లైట్ల ఏర్పాటు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 3: తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో 'అంధకారంలోనే బతుకమ్మ సంబురాలు' అనే శీర్షికతో నమస్తే తెలంగాణలో గురువారం ప్రచురితమైన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. గురువారం బతుకమ్మ తెప్పతోపాటు ఇతర ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి గీత తెలిపారు.

చెట్లు నరికిన వ్యక్తికి జరిమానా

వీర్నపల్లి, అక్టోబర్ 3 : మండలంలోని అడవిపదిరలో గత నెల 29న 'పల్లె ప్రకృతి వనంలో చెట్లు నరికివేత' అనే శీర్షికన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. చెట్లు నరికివేసిన వ్యక్తిని గుర్తించి రూ.1000 జరిమానా విధించారు. నరికిన చెట్ల స్థానంలో మొక్కలు నాటించారు. మరోసారి చెట్లు నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి మహేశ్ హెచ్చరించారు.

బొప్పాపూర్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌కు కాయకల్ప అవార్డు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 3: బొప్పాపూర్‌లోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌కు రెండోసారి కాయకల్ప అవార్డు వచ్చినట్లు వైద్యాధికారి స్రవంతి గురువారం తెలిపారు. మెరుగైన వైద్య సేవలందించి, పారిశుధ్య నిర్వహణను కొనసాగించిన సిబ్బంది కృషికి తగ్గ ఫలితమని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా వైద్యాధికారి స్రవంతి, ఏఎన్ఎం పద్మజ, పద్మ, ఆశ కార్యకర్తలు సుజాత, దేవేంద్రకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

జిల్లా ఆవిర్భావ వేడుకలు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 3: జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గురువారం జిల్లా ఉద్యమ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాముని వనిత, జాల్గం ప్రవీణ్, సత్తార్, సంగీతం శ్రీనివాస్, చొక్కాల రాము, బైరినేని రాము, ఆకునూరి బాలరాజు, రాగుల రాములు, తదితరులున్నారు.

సురేఖ వ్యాఖ్యలపై గరం

- సిరిసిల్లలో మండిపడ్డ మహిళలు
- బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 3: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు, మహిళలు తీవ్రంగా ఖండిస్తున్నారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అంబేద్కర్ చౌరస్తాలో సురేఖకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం అక్కడి నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ తీసి, కొండా సురేఖ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి అసహనంతోనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పవిత్రమైన దేవాదాయశాఖ మంత్రిగా కొనసాగుతూ ఇలా గలీజు మాటలు మాట్లాడుతుండడం సిగ్గుచేటన్నారు. అధిష్టానం మెప్పు పొందేందుకు ఇష్టానుసారంగా మహిళలను అగౌరవపరచడం సరికాదని హితవు పలికారు. బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ విలేకరులతో మాట్లాడారు. మంత్రి హోదాలో ప్రజలకు సేవ చేయాల్సింది పోయి మాజీ ప్రజాప్రతినిధులపై విమర్శలు చేసేందుకు పనిచేస్తున్నారని ఆరోపించారు. సాటి మహిళపై విమర్శలు చేసే ముందు కనీస ఆలోచన చేయకపోవడం విచారకమరన్నారు. ఆరు గ్యారెంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన వ్యక్తి కేటీఆర్ అని, మహిళలకు గౌరవం ఇవ్వడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని చెప్పారు. అలాంటి వ్యక్తిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు బత్తుల వనజ, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డం లత, బుర్ర లక్ష్మీ, దిడ్డి మాధవి, తదితర మహిళా నాయకులు ఉన్నారు.

పంటచేలు మునుగుతున్నయ్

- పొలాల్లోకి ఎస్సారార్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్
- ఆందోళనలో ఆరెపల్లి, అనుపురం రైతులు
- నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

అనుపురంలోకి పంటచేనులోకి చేరిన నీటిని పరిశీలిస్తున్న నాయకులు

ఆరెపల్లిలో పత్తిపంటలోకి చేరిన జలాశయం బ్యాక్ వాటర్

వేములవాడ రూరల్, అక్టోబర్ 3: ఎస్సారార్ రిజర్వాయర్ నిండుకుండలా మారగా, బ్యాక్ వాటర్‌తో పంట చేలు దెబ్బతింటున్నాయి. పత్తి, వరి పంటల్లోకి నీరు చేరుతుండగా, ఎర్రబారుతున్నాయి. జలాశయం పూర్తి సామర్థ్యం 27.55 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 27.14 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గతంలో 27 టీఎంసీల వరకు మాత్రమే నీటిని నిల్వ చేయడంతో పొలాల్లోకి నీరు రాలేదు. ప్రస్తుతం 27 టీఎంసీలను దాటి నిల్వ చేయడంతో గతంలో ప్రభుత్వం నిర్ణయించిన ఎఫ్‌టీఎల్ పరిధి దాటి ఆరెపల్లి, అనుపురంలోని పంట పొలాల్లోకి నీరు చేరి పంటలు దెబ్బతింటున్నాయని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్సారార్ రిజర్వాయర్‌లో 27.14 టీఎంసీలు నిల్వ చేశామని, ఈ స్థాయిలో నింపడం ఇదే మొదటిసారి అని తెలిపారు. అయితే బ్యాక్ వాటర్ పంట పొలాల్లోకి చేరి దెబ్బతింటున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

'సీడీపీ పనులు త్వరితగతిన చేపట్టాలి'

కలెక్టరేట్, అక్టోబర్ 3 : జిల్లాలో సీడీపీ పనులు త్వరితగతిన చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో సీడీపీ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, నూతన రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జిల్లాలో నియోజకవర్గ అభివృద్ధి నిధుల పనులకు సంబంధించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ద్వారా పనులు మంజూరు చేయడం జరిగిందని, వీటిని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, విద్యాశాఖ, మున్సిపల్ శాఖ మొదలైన 18 ఏజెన్సీలకు కేటాయించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పనులు పూర్తయినప్పటికీ యూసీలు సమర్పించకపోవడంతో ప్రభుత్వ రికార్డులలో పనులు పూర్తి కానట్లు ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తయిన పనులకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సంబంధిత శాఖల అధికారులు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రస్తుత స్థితిగతుల పట్ల సంబంధిత శాఖలు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మొదలు కాని పనులు త్వరగా ప్రారంభించాలని అన్నారు. సమీక్షలో సీపీవో శ్రీనివాసచారి, పీఆర్ ఈఈ భూమేశ్, ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలు ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలి'

కలెక్టరేట్, అక్టోబర్ 3 : జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వివరాలు ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్, తదితర అంశాలపై కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యదర్శులు, ఎంపీవోలు, ఆర్ఐలు, నీటి పారుదల శాఖ ఏఈలు తమ పరిధిలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 42వేల491 దరఖాస్తులు రాగా, ఇంకా 36,200 పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. డీపీవో శేషాద్రి, డీఎల్‌పీవో గీత, డీటీసీపీవో అన్సారీ తదితరులున్నారు.

నీట్‌లో విద్యార్థి ప్రతిభ

రాపోలు మాధవ్

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 3: అక్కపల్లికి చెందిన రాపోలు నాగరాజుశారద దంపతుల కుమారుడు రాపోలు మాధవ్ నీట్‌లో ఉత్తమ ప్రతిభ చాటి ఎంబీబీఎస్ సీటు సాధించడని గురువారం గ్రామస్తులు తెలిపారు. మాధవ్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో పదోతరగతి, ఇంటర్మీడియట్ రామగుండం కేంద్రీయ విద్యాలయంలో చదివాడు. నీట్ విడుదల చేసిన ఫలితాల్లో రాష్ట్రస్థాయి 1,527 ర్యాంకు సాధించి సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో ఎంబీబీఎస్ సాధించాడు. ఇందుకు గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

ఎస్సారార్ @27 టీఎంసీలు

బోయినపల్లి, అక్టోబర్ 3: బోయినపల్లి మండలం మాన్వాడ శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో గురువారం 27.14 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్లు జలాశయం ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. శ్రీరాజరాజేశ్వర జలాశయానికి ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా 7090 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, 2,230 క్యూసెక్కుల అవుట్ ఫ్లో దిగువకు వెళ్తున్నట్లు వారు తెలిపారు. జలాశయం సామర్థ్యం 27.54 టీఎంసీలకు 27.14 టీఎంసీల నీరు నిలువ ఉన్నట్లు తెలిపారు. కాని ప్రస్తుతం జలాశయం పూర్తిస్థాయిలో నిండి కళకళలాడుతున్నది.

డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం

వేములవాడ రూరల్, అక్టోబర్ 3 : వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో డిజిటల్ కార్డు సర్వే ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలోని డిజిటల్ కార్డు సర్వేను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించగా మోడల్ జిల్లాగా సిరిసిల్లను తీసుకోగా బొల్లారంలో ఇంటింటా జరుగుతున్న డిజిటల్ కార్డు సర్వేను ఆర్డీవో రాజేశ్వర్ పరిశీలించారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ పూర్తిస్థాయిలో సర్వే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ఎక్స్‌కవేటర్ స్వాధీనం

బోయినపల్లి అక్టోబర్ 3 : బోయినపల్లి రెవెన్యూ అధికారులు ఎక్స్‌కవేటర్‌ను గురువారం స్వాధీనం తీసుకున్నారు. తడగొండలో మట్టి తరలిస్తున్నారాన్న ఫిర్యాదు మేరకు ఆర్ఐ క్షేత్రస్థాయికి వెళ్లి ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. విషయమై తహసీల్దార్ పుష్పలత ను వివరణ అడగగా ఆర్ఐ ప్రభాకర్ సమావేశానికి సిరిసిల్లకు ఎల్ఆర్ఎస్ సమావేశానికి వెళ్లారని చెప్పారు. ఆర్ఐ నుంచి నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

డీఎస్సీ యువకుడికి సన్మానం

వేములవాడ రూరల్, అక్టోబర్ 3 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన ముస్కు సంతోష్‌రెడ్డి ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో సత్తాచాటడంతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ నాయకులు సంఘస్వామియాదవ్, ఉపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, కుమారస్వామి, వనపర్తి మల్లేశం, నాయకులు తిరుపతి, కిరణ సంపత్, నాగరాజు, నల్ల తిరుపతిరెడ్డి, గంగయ్య, మహేందర్, తిరుపతి తదితరులున్నారు.

వినియోగదారుల కోసం ప్రత్యేక చర్యలు

రుద్రంగి, అక్టోబర్ 3: గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా సెస్ పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం తెలిపారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో సెస్ అధికారులతో కలిసి మొబైల్ ద్వారా విద్యుత్ బిల్లింగ్ తీయడాన్ని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ప్రారంభించారు. మొబైల్ ఫోన్‌ను ఉపయోగించి ప్రత్యేక యాప్ ద్వారా మీటర్ రీడింగ్‌ను స్కాన్ చేయగానే ఎలాంటి అవకతవకలు లేకుండా వినియోగదారులకు కరెంట్ బిల్ వస్తుందన్నారు. ఇక్కడ సెస్ ఏఏవో జగదీశ్, ఏఈ కుమారస్వామి, సెస్ సిబ్బంది ఉన్నారు.

డప్పుల అందజేత

కోనరావుపేట, అక్టోబర్ 3: మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు పెంతాల శ్రీనివాస్ డప్పు కళాకారులకు 24 డప్పులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఇక్కడ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, నేత బానోతు నరేశ్, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఆరోగ్య పథకాల్లో జిల్లాను ముందుంచాలి

కలెక్టరేట్, అక్టోబర్ 3 : జిల్లా కేంద్ర ఆరోగ్య పథకాల్లో ముందు వరుసలో ఉండేలా అధికారులు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, అన్ని కేంద్ర ఆరోగ్య పథకాల్లో జిల్లాను ముందు వరుసలో ఉంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాల సాధనకు తోడ్పడాలని దిశానిర్దేశం చేశారు. ఇక్కడ వేములవాడ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ పెంచలయ్య, డీఐఎంహెచ్‌వో ఎస్ రజిత, అంజలి, వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

విలీన గ్రామాలను పంచాయతీలుగా మార్చాలి

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 3: సిరిసిల్ల మున్సిపల్‌లో విలీనమైన ఏడు గ్రామాలను తిరిగి పంచాయతీలుగా మార్చాలంటూ విలీన గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాలలో కౌన్సిలర్, ఐక్యవేదిక అధ్యక్షుడు బొల్గం నాగరాజుగౌడ్ గ్రామస్తులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వార్డు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు గ్రామ పంచాయతీలుగా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

మత్స్యకారులు లక్షాధికారులు కావాలి

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 3: తెలంగాణ రాష్ట్రంలో మత్స్యరంగంపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి ఒక్కరూ లక్షాధికారులుగా ఎదగాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాప అధ్యక్షుడు పిట్టల రవీందర్ అన్నారు. గురువారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యకారుల సహకార సంఘ అధ్యక్షుడు చొప్పరి రాంచందర్ అధ్యక్షతన జరిగిన మత్స్యకారుల అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య రంగం అభివృద్ధి, సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పర్యావరణ సంస్థ అధ్యక్షుడు మాధవరావు, జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు చొప్పరి రామచంద్రం, వైస్ చైర్మన్ శేఖర్, డైరెక్టర్ పరశురాములు, సభ్యులున్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించండి

కలెక్టరేట్, అక్టోబర్ 3 : ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు నియమించిన స్వీపర్స్, స్కావెంజర్లు వేతనాలను చెల్లించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ కోరారు. గురువారం కలెక్టరేట్‌లో యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. పండుగలకు నిత్యావసరాలు కొనుగోలు చేయాలని, మాకు రావాల్సిన మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట దండి లక్ష్మి, లింగంపెల్లి మల్లవ్వ, బొడ్డు నర్సవ్వ, వీరబత్తిని రేణుక, పడిగెల శ్యామల, లింగంపెల్లి తేజశ్రీ, కరికె వనజ, మునిగె శంకర్ తదితరులున్నారు

వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రోత్సవాలు

వేములవాడ టౌన్: హంస వాహనంపై విహరిస్తున్న అమ్మవారు

వేములవాడ టౌన్/చందుర్తి/కోనరావుపేట/రుద్రంగి/ఇల్లంతకుంట, అక్టోబర్ 3: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం అమ్మవారి విగ్రహాలను డప్పు వాయిద్యాలు, కోలాటాల మధ్య ఊరేగించారు. అనంతరం ఆయా మండపాలకు అమ్మవారిని తీసుకెళ్లి కొలువుదీర్చారు. ఇక్కడ హిందూ వాహిణి ఉత్సవ సమితి సభ్యులు యువజన సంఘాల సభ్యులు, మహిళలున్నారు.

హంస వాహనంపై అమ్మవారి విహారం

వేములవాడ టౌన్, అక్టోబర్ 3 : శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం మొదటిరోజు రాత్రి ఉత్సవమూర్తులు, అమ్మవారిని హంస వాహనంపై ఆలయ అర్చకుల వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య పురవీధుల గుండా విహరింపజేశారు. నవరాత్రోత్సవాల్లో నాగిరెడ్డి మండపంలో ప్రతిష్ఠించిన అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక్కడ ఈవో వినోద్‌రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఆలయ అర్చకులు వేద పండితులు, అధికారులున్నారు.

అటుకుల బతుకమ్మ సంబురం

వేములవాడ టౌన్/బోయినపల్లి, అక్టోబర్ 3: జిల్లాలో రెండోరోజు అటుకుల బతుకమ్మ వేడుకలను మహిళలు సంబురంగా జరుపుకున్నారు. రాజన్న ఆలయ పరిసరాలు మహిళల బతుకమ్మ ఆటతో కన్నుల పండువగా కనిపించాయి. అనంతరం ఆలయ ధర్మగుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

భూములు తీసుకుంటరా.. తీసుకోరా ?

- రైల్వే భూనిర్వాసితులకు ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి
- రూ.50 కోట్లతో గుడి చెరువు కట్ట పని కూడా కాదు..!
- రైల్వేలైన్ భూ నిర్వాసితులు, మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య

వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో మాట్లాడుతున్న రైల్వే లైన్ భూ నిర్వాసితులు, కొండ దేవయ్య, మల్లేశం, తిరుపతి

వేములవాడ, అక్టోబర్ 3: వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని రైల్వేలైన్‌లో మా భూములు తీసుకుంటారా...తీసుకోరా.. అనే విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రైల్వేలైన్ భూ నిర్వాసితులు, మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని మున్నూరుకాపు నిత్యాన